# శునకం.. భయానకం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కొట్టే పరిస్థితి వచ్చినప్పటికీ అవి దొరక్కుండా పరుగులు తీస్తున్నాయి. పిల్లల తల్లిదండ్రులు హూటా హుట్టిన బిడ్డలను తీసుకొని ఆసుపత్రికి వెళ్లి కుక్క కాటుకు టీకాలు, గాయాలకు మందులు వేయించుకొని పిల్లలను జాగ్రత్తగా మరో మారు కుక్కల దాడికి పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇది ఇలా ఉంటే పలు వీధుల్లో కుక్కలు గుంపులుగా వాహనాలపై వెళ్లే వారిపై అరుస్తూ, దాడులు చేస్తున్నాయి. కొంతమంది వాహన దారులు భయాందోళనతో వేగంగా వెళ్లి ఎదురుగా వస్తున్న పలు వాహనాలను ఢీకొట్టడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు. కుక్కలు ఎక్కడపడితే అక్కడ వీధుల్లో భారీ సంఖ్యలో గుంపులుగా చేరి వచ్చిపోయే వారిపై అరుస్తూ కరవడం చేస్తున్నాయి. ఇక చీకటి పడితే పట్టణంలోని సందుల్లో వెళ్లాలంటే పాదచారులు, వాహనదారులు ఎక్కడ కుక్కలు ఉన్నాయో లేదో చూసుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాత్రుల్లో ద్విచక్ర వాహనంలో గాని, నడుచుకుంటూ గాని ఒంటరిగా వెళ్లాలంటే కుక్కలు వెంటాడుతున్నాయి. మునిసిపల్ అధికారులు కొన్ని వీధుల్లో మాత్రమే కుక్కలను పట్టి వదిలేసి కుక్కలను పూర్తిగా అదుపు చేయడంలో మునిసిపల్ అధికారులు పూర్తిగా విఫలమైయ్యారని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**– ప్రాణాంతకంగా మారుతోన్న రేబిస్**

కుక్కల నుంచి మనుషులకు సోకే అత్యంత ప్రమాదకర వ్యాధి రేబిస్. ఈ వ్యాధి కారక వైరస్ కుక్క కరిచినప్పుడు శరీరంలోకి ప్రవేశించి నాడీ వ్యవస్థ ద్వారా మెదడుకు చేరి ప్రాణాంతకంగా మారుతుంది. కుక్కలు కరిచిన రెండు, మూడు నెలల తర్వాత, ఒక్కోసారి ఏడాది తరువాత కూడా రేబిస్‌తో మరణించిన దాఖలాలున్నాయని వైద్యనిపుణులు తెలుపుతున్నారు. శరీరంలో కుక్క కరిచే ప్రాంతాన్ని బట్టి ఆ వైరస్ సోకే వ్యవధి ఉంటుందని వైద్యులు అంటున్నారు. చెత్త కుప్పల వద్ద జరిగే ఘర్షణల్లోనే ఒక కుక్క నుంచి మరో కుక్కకు కూడా రేబిస్ వ్యాప్తి చెందుతోందని గుర్తించినట్లు వైద్యులు చెబుతున్నారు.

**– వీధి కుక్కలను అరికట్టడంలో అధికారులు విఫలం**

ఎమ్మిగనూరు పట్టణంలో విచ్చలవిడిగా పెరుగుతున్న కుక్కల సంఖ్యను నియంత్రించడంలో పురపాలక సంస్థ విఫలమైయిందని ప్రజలు విమర్శిస్తున్నారు. శునకాల నియంత్రణ మునిసిపల్ అధికారుల భాద్యల అయినప్పటికి ప్రజలు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది ఒక ప్రాంతంలో కుక్కలను పట్టి మరోక ప్రాంతంలో వదిలేస్తుండటంతో సమస్య మరింత జఠిలంగా మారుతోందని ఆరోపిస్తున్నారు. కుక్కల ప్రాణం తీసే అధికారం అధికారులకు లేకపోయినా కనీసం సంతానోత్పత్తినైనా నియంత్రించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**– కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు**

ఎమ్మిగనూరు పట్టణంలోని ముగతిపేట కాలనీకి చెందిన సూఫియాన్ అనే రెండేళ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేశాయి. ఇంటి ముందు ఆడుకుంటున్న సూఫియాన్ అనే బాలుడిపై కుక్కలు గుంపులుగా వచ్చి ఒక్కసారిగా దాడి చేశాయి. ఈ ఘటనలో సూఫియాన్ తల, ముఖానికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో కుక్కల దాడిలో గాయపడిన బాలుడిని తల్లిదండ్రులు ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తీసుకెళ్లి ప్రాథమిక వైద్యం చేయించారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలు వైద్యశాలకు తరలించారు. ఇలాంటి సంఘటనలు పట్టణంలో చోటు చేసుకున్నాయి. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాని ప్రజలు కోరుతున్నారు.

**– కౌన్సిల్‌లో కుక్కల సమస్యలపై ప్రశ్నించినా ఫలితం శూన్యం..** దయాసాగర్ టిడిపి కౌన్సిలర్

ఎమ్మిగనూరు మునిసిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశంలో అధికారులకు కుక్కల సమస్యలపై ఎన్నో సార్లు ప్రశ్నించడం జరిగింది. అయినప్పటికి అధికారులు ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం వలనే ఈరోజు ముగతిపేట కాలనీకి చెందిన సూఫియాన్ అనే బాలుడిపై కుక్కల దాడి జరిగిందని ఇది చాలా బాధకరం అని టిడిపి కౌన్సిలర్ విజిఏ దయాసాగర్ మునిసిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు మునిసిపాలిటీ అంటేనే రాష్ట్రంలో ఒక పేరు ఉన్నటువంటి మునిసిపాలిటి కానీ ఈరోజు చాలా దారుణమైన పరిస్థితిలో ఉందన్నారు. కుక్కల దాడిలో గాయపడిన బాలుడికి వైద్య ఖర్చులుకూడా మునిసిపాలిటీ అధికారులే చెల్లించాలని, ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని టిడిపి తరుపున కోరడమైనది.

## వైఎస్ఆర్ బీమా నగదు పంపిణీ



**సింగరాజనహళ్ళి(మంత్రాలయం),మే 23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సింగరాజనహళ్ళి గ్రామానికి చెందిన బోయ నరసయ్య అనేవ్యక్తి తీవ్ర అనారోగ్యంతో ఈ నెల 19వ తారీఖున మృతి చెందిన సంఘటన పాఠకులకు తెలిసిందే. మృతి చెందిన వ్యక్తి వైఎస్ఆర్ బీమాలో సభ్యుడైనందున ఈ వ్యక్తికి రూ.2 లక్షల ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో భాగంగా మృతి చెందిన వ్యక్తి భార్య అయిన బోయ లక్ష్మికి తక్షణ సహాయం కింద రూ.10,000 నగదును సర్పంచ్ మధుసుదన్‌రెడ్డి మంగళవారం అందజేశారు. మిగిలిన నగదు త్వరలోనే వారి ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని సర్పంచ్ తెలియజేశారు. కాబట్టి ప్రతి ఒక్కరూ వైఎస్ఆర్ బీమా చేయించుకోవాలని సూచించారు. వీరివెంట రబ్బా నరసప్ప, వెంకటరామిరెడ్డి, లింగారెడ్డి, నరహరిరెడ్డి, లింగప్ప, దేవప్ప తదితరులు ఉన్నారు.

## యాటకల్లు రైతుల సమస్యలు పరిష్కరించాలి



**ఆస్పరి,మే 23,ప్రభాతవార్త :** మండల పరిధిలోని యాటకల్లు గ్రామ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు, మండల కార్యదర్శి రంగస్వామిలు డిమాండ్ చేశారు. మంగళవారం తహశీల్దార్ కుమారస్వామికి రైతులు, నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 477 1బిలో 34సెంట్ల భూమిని 15మంది రైతులు 70సం॥ల నుండి అనుభవంలో ఉన్నారన్నారు. అయితే వారికి పట్టాదారు పాస్‌పుస్తకాలు, డి పట్టా కలిగి ఉన్నారన్నారు. అదేవిధంగా కైరుప్పులలో గ్రామీణ బ్యాంకులో రుణాలు తీసుకున్నారన్నారు. గత రెండేళ్ల నుండి పాస్‌పుస్తకాలు ఉన్న రెగ్యులర్ ఖాతాను తొలగించి రెవెన్యూ అధికారులు సర్వేనంబర్‌పై నోషనల్ ఖాతా వేయడం వల్ల బ్యాంకులో లోన్‌లను రెన్యువల్ చేయడానికి ఇబ్బందిగా ఉందన్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. తక్షణమే రైతుల సమస్యలను గుర్తించి నోషనల్ ఖాతాను రెగ్యులర్ ఖాతాగా మార్చి రైతులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి రైతుసంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు బలరాం, వీరేష్, యాటకల్లు రైతులు మునిస్వామి, సుధాకర్, లక్ష్మన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం జనగళం మనగళం నినాదంతో ముందుకెళ్లాలి

**(మొదటి పేజీ తరువాయి ) :** సమయంలో నంద్యాలలో కుట్రపన్ని దుర్మార్గులు, గుంటనక్కలు ఆమెను ఇబ్బంది పెట్టారని పేర్కొన్నారు. ఆళ్లగడ్డ ప్రజలు నన్ను, అఖిలప్రియను సొంత బిడ్డలాగా చూసుకుంటూ తల్లిదండ్రులు లేని లోటును తీరుస్తున్నారని పేర్కొన్నారు. మన కోసం లోకేష్ 4వేల కి.మీల పాదయాత్ర చేస్తున్నాడని యువ నాయకుడైన లోకేష్‌కు మనమంతా మద్దతు పలకాలని పేర్కొన్నారు. కమిట్‌మెంట్ ఉన్న నాయకులు లాగా టీడీపీ కోసం అఖిలప్రియ, నేను పనిచేస్తామన్నారు. మమ్ములను నమ్ముకుని కొంతమంది యువత కేసులు పెట్టించుకున్నారని మన ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటన్నింటిని రద్దు చేయాలని కోరారు. నేను భూమా శోభానాగిరెడ్డి లాగా రాజకీయం చేద్దామనుకున్నాను కాని ఈ గుంటనక్కలు దుర్మార్గులు చేసే చర్యలనుచూసి భూమా నాగిరెడ్డి చేసిన రాజకీయమే నేను చేయాలని తలంచానని పేర్కొన్నారు. ఆళ్లగడ్డ, నంద్యాల నియోజకవర్గాలను టీడీపీ పార్టీని గెలిపించి నారా లోకేష్‌కు, మాజీ ముఖ్యమంత్రికి చంద్రబాబుకు కానుకగా ఇవ్వాలని అందుకు ప్రతి కార్యకర్త చెమటోడ్చి కష్టపడి టీడీపీ నాయకులను గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. బహిరంగ సభలో నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, బనగానపల్లె, పాణ్యం మాజీ ఎమ్మెల్యేలు బీసీ.జనార్ధన్‌రెడ్డి, గౌరు చరితారెడ్డి, కోట్ల సుజాతమ్మ, ఏరాసు అయ్యపరెడ్డి, డోన్ నియోజకవర్గ ఇంచార్జి ధర్మవరం సుబ్బారెడ్డి, ఏవీఆర్ ప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సుద్దుపల్లె వద్ద కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోకి ప్రవేశించారు. కర్నూలు, నంద్యాల టీడీపీ నాయకులు నారా లోకేష్‌కు వీడ్కోలు పలికారు.

## జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

**– టిడిపి నాయకుడు జొన్నగిరి సంఘాల కృష్ణ**

**తుగ్గలి,మే 23,ప్రభాతవార్త :** న్యూస్ కవరేజ్‌కు వెళ్లిన జర్నలిస్టులపై దాడి చేసిన కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి అనుచరులను కఠినంగా శిక్షించాలని టిడిపి నాయకుడు సంఘాల కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం ఎంపి అవినాష్‌రెడ్డిని సిబిఐ అరెస్టు చేస్తుందన్న సమాచారంతో న్యూస్ కవరేజ్ చేసేందుకు వెళ్లిన జర్నలిస్టులపై దాడి చేసి వాహనాన్ని ధ్వంసం చేయడం అమానుషమన్నారు. వైసిపి పాలనలో జరుగుతున్న అవినీతి అక్రమాలు, అరాచకాలను వెలికి తీస్తున్నారన్న అక్కసుతోనే జర్నలిస్టులపై దాడి చేశారన్నారు. దాడికి బాధ్యులైన వారిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వేరుశనగ విత్తనాలు కావాల్సిన రైతుల పేరు నమోదు ప్రారంభం

**ఆదోని రూరల్,మే 23,ప్రభాతవార్త :** రైతుభరోసా కేంద్రాల్లో వేరుశనగ విత్తనాలు కావాల్సిన రైతుల పేర్ల నమోదు కార్యక్రమం ప్రారంభమైందని మండల వ్యవసాయాధికారి పాపిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వేరుశనగ విత్తనాలు కావాల్సిన రైతులు గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రానికి వెళ్లి తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. వేరుశనగ విత్తనాల క్వింటం పూర్తి ధర రూ.9300లు కాగా రాయితీ రూ.3720లు పోను రైతు ధర రూ.5580లు చెల్లించాలన్నారు. 30కేజీల బస్తా ధర ర.1674లు అని తెలిపారు. ఒక రైతుకు ఎకరాకు ఒకటి చొప్పున గరిష్టంగా మూడు ఇవ్వబడునని తెలిపారు. కావున రైతులు ఆర్‌బికె కేంద్రానికి వచ్చేటప్పుడు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నంబరు తీసుకుని రావాలన్నారు. అలాగే కంది, జీలుగా కూడా రైతుభరోసా కేంద్రాల్లో సబ్సిడీ లభించునని ఈ అవకాశాన్ని రైతులందరు వినియోగించుకోవాలని కోరారు. మండలానికి వేరుశనగ 1205క్వింటాళ్లు, కంది 135క్వింటాళ్లు జీలుగా 12క్వింటాళ్లు కేటాయించారన్నారు.

## బిసి కాలనీలో మురుగునీరు

**– ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు**



**హొళగుంద,మే 23,ప్రభాతవార్త :** మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలోని బిసి కాలనీలో నిలిచిన మురుగునీరు వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామస్తులు అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మురుగునీరు రోడ్డుపై ప్రవహించడం వల్ల వాహనాల రాకపోకలు, గ్రామస్తులు రోడ్డుపై తిరగడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మురుగునీరు నిల్వ ఉండడంతో దుర్గంధం వెదజల్లి దోమలు వ్యాప్తి చెంది ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకుని గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగప్ప, తిమ్మప్ప, హనుమేష్, వెంకటేష్, మేలిగిరి, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## శారదా వృద్ధాశ్రమం నందు వైఎస్ రాజారెడ్డి వర్ధంతి



**పత్తికొండ,మే 23,ప్రభాతవార్త :** పోచిమిరెడ్డి సేవాదళ్ ఆద్వర్యంలో మంగళవారం పట్టణంలోని శ్రీ శారదా వృద్ధాశ్రమం నందు దివంగత వైఎస్ రాజారెడ్డి 25వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ రాజారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు అనిత, సరోజ, వార్డు మెంబర్లు లైట్ నాగరాజు, రాజేశ్వరి, మాజీ ఉప సర్పంచ్ కె కోటేశ్వరరావు, కె గోవిందరాజు, బారిక బసన్న, ఎక్స్ ఎంపిటిసి గణపతి, చక్రాల లక్ష్మీకాంత్‌రెడ్డి, వెంకీ, శివ, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాతకోటలో ఉపాధిపనులను తనిఖీచేసిన మండల అభివృద్ధి అధికారి బివి.రమణ



**పగిడ్యాల, మే 23,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం ప్రాతకోటలో చేపట్టిన జాతీయ ఉపాధిహామీ పథకం పనులను మంగళవారం మండల అభివృద్ధి అధికారి బివి.రమణ తనిఖీ చేశారు. ఉపాధిపనులకు ఎంతమంది హజం ర్యారనీ ఆరాతీశారు. మస్టర్లను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ పనికిరాని వారికి బదులుపేర్లకు అటెండెన్స్ వేయకుండా జాగ్రత్తగా మస్టర్‌ను వేయాలని మండల అభివృద్ధిఅధికారి బివి.రమణ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ మద్దిలేటి, సీనియర్ మేటీలు పాల్గొన్నారు.

## యుపియస్ఎఫ్ ఏపి నూతన కమిటీ ఎన్నిక



**ఆదోని రూరల్,మే 23,ప్రభాతవార్త :** పట్టణంలోని అమరావతి పాఠశాలలో మంగళవారం యుపిఎస్ఎఫ్ ఏపి ఆదోని డివిజన్ నూతన కమిటీని ఎంపిక చేయడం జరిగింది. ఈ కమిటీ సమావేశానికి యుపిఎస్ఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ సుదర్శన్, రాయలసీమ జోనల్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, కర్నూలు ప్రెసిడెంట్ క్రిస్టోఫర్‌లు హాజరయ్యారు. యుపిఎస్ఎఫ్ ఏపి ప్రెసిడెంట్ సుదర్శన్ మాట్లాడుతూ బడ్జెట్ స్కూల్‌లో పడే భాదలు, అవి ఎదుర్కొంటున్న సమస్యలు గురించి, వాటి పరిష్కార మార్గాల గురించి చెప్పడం జరిగిందన్నారు. బడ్జెట్ స్కూళ్లకు అండగా యుపిఎస్ఎఫ్ ఉంటుందని హామీ ఇచ్చారు. రాయలసీమ జోనల్ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ స్కూల్ పరిమిషన్ విషయంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించాలని గతంలో మూడేళ్ల పరిమిషన్ వచ్చిన స్కూళ్లకు కూడా 8సం॥ల పరిమిషన్ ఇవ్వాలని కోరారు. అనంతరం డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ కమిటీ ప్రెసిడెంట్‌గా జి రామకృష్ణ, డివిజన్ జనరల్ సెక్రటరీగా ఆర్ కునాల్, కోశాధికారిగా సెల్వన్నలు ఎంపికయ్యారు. అలాగే ఆలూరు నియోజకవర్గ కన్వీనర్‌గా నరేష్ ఆచారి, కౌతాళం మండల కన్వీనర్‌గా వైవి రఘురామ్, హొళగుంద మండల కన్వీనర్‌గా షేక్షావలిలను ఎంపిక చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కబుల్, చందు, చిరంజీవి పాల్గొన్నారు.

## వాలంటరీల సేవలు అభినందనీయం



**దేవనకొండ,మే 23,ప్రభాతవార్త :** ప్రజల చెంతకు వెళ్లి వాలంటరీలు అందిస్తున్న సేవలు అభినందనీయమని వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలో పనిచేస్తున్న వాలంటరీలను ఎంపిడిఓ గౌరీదేవి, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జునలు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన అనే విధంగా ఎలాంటి అవినీతికి తావు లేకుండ సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే చేరవేస్తున్నామని పేర్కొన్నారు. వాలంటరీలు ఎలాంటి ఆశ లేకుండ నిష్పక్షిపాతంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మహాలింగడు, మునిస్వామి, రవికుమార్, నరసింహుడు, భాస్కర్, ఎర్రమల, తిప్పన్న, గ్రామ సెక్రటరీ నాగార్జున, సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన సెగ

**– వైసిపి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా తెలుగు తమ్ముళ్ల ఆందోళన.. విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా**

**తుగ్గలి,మే 23,ప్రభాతవార్త :** విద్యుత్ చార్జీల పెంపుతో సామాన్యులపై అదనపు భారం పడుతుందని దీనికి భాద్యులైన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపేవరకు టిడిపి పోరాటం చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరిలు అన్నారు. మంగళవారం పార్టీ పిలుపు మేరకు పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ కెఈ శ్యాంబాబు ఆదేశాలతో మండల కేంద్రమైన తుగ్గలిలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద తెదేపా మండల నాయకులతో కలిసి వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో విద్యుత్ చార్జీలు 7సార్లు పెంచి ప్రజలపై రూ.57వేల కోట్ల భారాన్ని మోపిందని ధ్వజమెత్తారు. వైసిపి పాలనలో విద్యుత్ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని మండిపడ్డారు. దేవుని దయ మీ ఆశీస్సులతో తాము అధికారంలోకి రాగానే అన్ని ధరలు తగ్గిస్తామని ఎన్నికలకు ముందు పాదయాత్రలో ప్రతి మీటింగ్‌లో జగన్ మాట చెప్పారని అధికారంలోకి వచ్చాక మాత్రం రివర్స్ గేమ్ మొదలుపెట్టి, మాట తప్పం మడమ తిప్పం అని ఎన్నికల హామీలను జగన్ తుంగలో తొక్కి రకరకాల పన్నులు వేస్తున్నారన్నారు. వైసిపి పాలనలో రాష్ట్ర అభివృద్ధి శూన్యమని రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎద్దులదొడ్డి సర్పంచ్ విజయ్, శీను, చంద్రన్న, బాలన్న, కొత్తూరు శ్రీరాములు, జొన్నగిరి కృష్ణ, తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్యప్రకాష్, రాతన మైరాముడు, తులసి నాయక్, శభాష్‌పురం మోహన్‌తో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనాలు కావాల్సిన రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి



**పత్తికొండ,మే 23,ప్రభాతవార్త :** ఖరీఫ్ 2023కు సంబంధించి వేరుశనగ విత్తనాల పంపిణీ కొరకు రైతులు ఆర్‌బికె కేంద్రంలో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ మోహన్ విజయ్‌కుమార్, వ్యవసాయాధికారి వెంకటరాముడులు సూచించారు. మంగళవారం పత్తికొండలోని రైతుభరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రైతులు రాయితీపై వేరుశనగ విత్తనాల పంపిణీ కొరకు మీ యొక్క రైతుభరోసా కేంద్రాల్లో పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నంబర్ తీసుకెళ్లి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఒక క్వింటానికి పూర్తి ధర రూ.9300లు కాగా ప్రభుత్వం రూ.3720లు రాయితీ ఇవ్వగా రైతు రూ.5580లు చెల్లించాలన్నారు. అర్ధ ఎకరాకు ఒక విత్తన సంచి, ఎకరా లోపు ఉంటే 2సంచులు, ఒక ఎకరాపైన ఉంటే 3 విత్తన సంచులు రాయితీపై ఇవ్వడం జరుగుతుందన్నారు. కావాల్సిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించండి



**హొలహర్వి,మే 23,ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలని ఏఎస్ఐ ఇంద్రుడు మహిళా పోలీసులకు ఆదేశించారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సచివాలయ మహిళా పోలీసులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కర్ణాటక మద్యం, ఇసుక అక్రమ రవాణా చేస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలు జరుగకుండ చూడాలని ఆదేశించారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే వెంటనే ఐసిడిఎస్ సూపర్‌వైజర్, పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. అలాగే లోన్ యాప్, దిశ యాప్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో మహిళల సెల్‌ఫోన్‌లో దిశ యాప్ డౌన్‌లోడ్ చేయాలని ఆదేశించారు. వాహనాల పెండింగ్ ఈచలానా చెల్లించేలా వాహనదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో హెడ్‌కానిస్టేబుల్ గిడ్డయ్య, పోలీస్ కానిస్టేబుల్ గోవర్ధన్, ఆయా గ్రామాల మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు కూలిపడిన విద్యుత్‌స్తంభాలు ఏర్పాటు

**– ట్రాన్స్‌కో సిబ్బంది యథాతదంగా విద్యుత్ సరఫరా**



**పగిడ్యాల, మే 23,ప్రభాతవార్త :** పగిడ్యాల గ్రామశివారులో రాయపు గంగాధరెడ్డి పొలంవద్ద ఉన్న తుమ్మ చెట్టు సోమవారం సాయంత్రం ఈదురుగాలు విపరీతంగా వియడంతో కూకటివేళ్లతో సహ విరిగి విద్యుత్ తీగలపై పడింది. దీంతో 33కెవి విద్యుత్ సరఫరా అవుతున్న విద్యుత్ స్తంభములు రెండు నేలకూలిపడ్డాయి. తుమ్మ చెట్టు రోడ్డు పడటంతో రాకపోకలకు అంతరాయ ఏర్పడటంతో సర్పంచ్ శేషన్న స్పందించి జెసిబితో రోడ్డుకు అడ్డంగా ఉన్న తుమ్మచెట్టునుతొలగించి రాకపోకలు అంతరాయం లేకుండా యథాతదంగా ద్విచక్రవాహనాలు, అటోలు వాహనాలు తిరిగేవిధంగా చర్యలు చేపట్టిన విషయం విధితమే. ఈనేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయంలేకుడా ట్రాన్స్‌కో ఎఈ క్రాంతికుమార్ సిబ్బందిచేత విద్యుత్‌ను సరఫరాచేసేందుకు చర్యలు చేపట్టారు. అయితే మంగళవారం విరిగిపడిన విద్యుత్ స్థానంలో కొత్త రెండు విద్యుత్ స్తంభములు ఏర్పాటు చేశారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న మరో విద్యుత్ స్తంభము ఎప్పుడైన కూలిపోవచ్చని భావించి ముందుజాగ్రత్తగా విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలి

**– జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్‌చౌదరి**




**ఆదోని,మే 23,ప్రభాతవార్త :** పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని కర్నూలు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్‌చౌదరి అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు మంగళవారం భూపాల్‌చౌదరి తెదేపా నాయకులతో కలిసి స్థానిక తిమ్మారెడ్డి బస్టాండ్ దగ్గర ఉన్న విద్యుత్ కార్యాలయం ముందు విద్యుత్ చార్జీలను తగ్గించాలని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముందుచూపుతో పిపిఏలను చేస్తే అలా ఎవరైనా చేస్తారా అని మాట్లాడిన ముఖ్యమంత్రి రద్దు చేయాలని బిల్లు పెడితే నేడు శాసనసభలో దండం పెట్టి చెప్పారు. చంద్రబాబు పిపిఏలు రద్దు చేయొద్దని చెప్పినా వినకుండ దద్దమ్మ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రద్దు చేశారన్నారు. ట్రూఅప్ చార్జీలు, సర్ చార్జీలు, ఫిక్స్ చార్జీలు పేరుతో పేదప్రజల మీద భారం వేస్తున్నాడు ఈ సిఎం అన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో ఒక్కసారి కూడా పెరగలేదన్నారు. ఇప్పటికే కరెంటు చార్జీలు 8సార్లు పెంచారని విపరీతంగా పెంచేసి ఆ సాకుతో పథకాలకు అనర్హులను చేస్తున్నారన్నారు. కరెంటు చార్జీలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారన్నారు. కరెంటు కోతలు విధిస్తున్నారని మండిపడ్డారు. కోతలు లేని కరెంటు ఇవ్వాలని, పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలన్నారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్ రాజుకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, జయరాం, గోపాల్, రవి, బాలాజీ, సుబ్బు, మల్లికార్జున, రామాంజి, మమ్మద్, వలి, ప్రతాప్‌రెడ్డి, నాగరాజు, మాభాష, ఉరుకుందు, సర్య, వీరేష్, మహేంద్ర, రామలింగ, గౌస్, షాదికా బేగం, శ్రీదేవి, కుమారి పాల్గొన్నారు.

## గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవు



**హొలహర్వి,మే 23,ప్రభాతవార్త :** గ్రామాల్లో ఎవరైనా అల్లర్లు సృష్టించి ఘర్షనలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో ఆయన పర్యటించారు. గూళ్యం గ్రామంలో సమస్యలపై ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కర్ణాటక మద్యం, ఇసుక అక్రమ రవాణా చేస్తే అలాంటివారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండ గ్రామాల్లో ఎవరు ఘర్షణలకు పాల్పడకుండ అందరు ప్రశాంతంగా జీవించాలని సూచించారు. ఏవైన సమస్యలుంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం టోపి మారెమ్మ అవ్వను దర్శించుకున్నారు. దేవాలయ సమస్యపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఆయన వెంట ఏఎస్ఐ ఇంద్రుడు, పోలీస్ కానిస్టేబుల్ గోవర్ధన్‌లు వున్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి



**దేవనకొండ,మే 23,ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆలూరు టిడిపి ఇంచార్జ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు దేవనకొండ మండల తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో విద్యుత్ కోసం సోలార్, పవన విద్యుత్ లాంటి కంపెనీలను తీసుకువచ్చి విద్యుత్ కోతలు లేకుండ చార్జీలు పెంచకుండ పాలిస్తే వైసిపి ప్రభుత్వం ఏడాదిలో నాలుగుసార్లు చార్జీలు పెంచి సామాన్య మధ్య తరగతి ప్రజలకు పెనుభారం మోపారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉచ్చీరప్ప, బడిగింజల రంగన్న, మలకన్న, మల్లయ్య, ఆకుల వీరేష్, రాజశేఖర్‌గౌడ్, బండ్లయ్య, నాగరాజుగౌడ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెద్దయ్య, సుభాన్, మస్తాన్, శ్రీనివాసులు, దేవేంద్ర, తిమ్మయ్య, చాంద్‌భాషా, సూరన్న పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన జైభీమ్ సభ్యులు



**మద్దికెర,మే 23,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెర ఎస్ఐగా నూతనంగా భాద్యతలు చేపట్టిన ఎస్ఐ మహమ్మద్ రిజ్వాన్‌ను మండల జైభీమ్ ఆర్గనైజేషన్ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎస్ఐని కలిసిన వారిలో గద్దల శాంతరాజు, గద్దల చిన్న, పారా రత్నమయ్య, బండారు రాము, కాటూరి ప్రమోద్ కుమార్, ఎల్లిపోగుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు సంక్షేమం, అబివృద్ది రెండు కళ్లలాంటివి : యంయల్ఎ

**పనులు చేసే వారు ఉంటే ఎన్ని కోట్లు అయిన మంజూరు చేస్తా**

**త్వరలో అవుకు రిజర్వాయరు నుండి కృష్ణా నది నీరు జబ్బు చేస్తే నంద్యాల,కర్నూలుకు అక్కరలేదు.**

**బనగానపల్లెలోనే 100 పడకల అసుపత్రి సిద్దం**





**కోవెలకుంట్ల,మే 23,ప్రభాతవార్త :** రాష్ట్రంలో మా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి సంక్షేమం అబివృద్ది రెండు కళ్లలాంటివని అందుకే వాటిని సమపాల్లో చేస్తున్నారని యంయల్ఎ కాటసానిరామిరెడ్డి అన్నారు. మంగళవారము కోవెలకుంట్ల పట్టణ ంలోని సిసరోడ్డుకు, డ్రైనేజిలకు అయన నాల్గు చెట్ల ప్రారంబోత్స వాలు చేశారు.పట్టణంలోని సాయినగరులో రెండుచోట్ల, అలాగే అ ంకిరెడ్డి కాలనీలో, బిబిఆర్ థియేటరు వెనుక బాగాన, అలాగే గాందీనగరులో నిర్మిణము చేపట్టిన వాటిని సర్పంచు మెట్ల, సరళ, ఉపసర్పంచు సూర్యానారాయణరెడ్డి జిల్లాపరిషత్ చైర్మన్ పాపిరెడ్డి, కర్రగిరిజ, లతో కలసి పట్టణ ప్రజలకు వాటిని అంకితము చేశారు. అనంతరము స్థానిక సర్కిల్ కార్యాలయం వద్ద బారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈసమావేషము సర్పంచు మెట్ల సరళ అద్యక్షతన నిర్వహించారు ఇందులో ఉపసర్పంచు మాట్లాడుతూ యంయల్ఎ సహకారముతో కోవెలకుంట్ల పట్టణాన్నిఇ అన్ని విదాలుగా అబివృది దచేయడానికి నిరంతరము శ్రమిస్తున్నామని చెప్పారు. అప్పటికే రూ 18కోట్లుతో పనులు చేపట్టామని చెప్పారు. ఇంకా చాలా చోట్ల సిసిరోడ్డు డ్రైనేజి వేయడానికి 10కోట్లు కావాలని కోరడము జరిగిందని చెప్పారు. అనంతరము యంయల్ఎ మాట్లాడుతూ మీరు ఓటు ద్వారా చేయడానికి గత నాల్గు సంవత్సరాల క్రితమయు ఇదే తేదిన అసెంబ్లీకి పంపారని చెప్పారు నేను మీకు సేవ చేయడాని అరోజులు నుండి కంకణము కట్టుకున్నానని చెప్పారు. అయితే విది వక్రీకరించి రెండు సంవత్సరాలు ఎలాంటి పనులు చేపట్టలేదన్నారు. ప్రస్తుతము చేసినది చేస్తున్నది కేవలము రెండు సంవత్సరాల కాలంలోనిదే అన్నారు.ఈ రెండు సంవత్సల కాలంలో యుద్దప్రాతిపదికన పనులు చేస్తున్నామని చెప్పారు. అందుకే నాటి తెలుగు దేశం పాలనలో కోవెలకుంట్ల ఎలా ఉండేది ఇప్పుడు ఎలా ఉందో ప్రజలే నిర్ణయించాలని చెప్పారు. గతంలో ఇదేవీదిలో ఎదురుగా వాహనాలు వస్తే వెనుకకు వెళ్లాల్సిన దుస్దితి ఉండేదని చెప్పారు. నేడు 60అడుగు వెడల్పుతో రోడ్డును వేయడము జరిగిందని చెప్పారు. అలాగే ముదిగేడు చౌరస్తా నుండి అర్అండ్బిఇ రోడ్డు వేస్తున్నామని వాటిని త్వరలో పూర్తి చేస్తామనిఅన్నారు.అలాగే పంచియితీ అఫీసునుండి జమ్మలమడగు మలుపు వరకు త్వరలో రోడ్డు నిర్మాణము చేస్తామన్నారు. అలాగే యంపి నిదలు కోటితో యాదు వద్ద నుండి యల్యం కాపొండు వరకు డ్రైనేజిని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. అలాగే కోవెలకుంట్ల 3.6కోట్లు అసుపత్రిని అదునీకణ చేశామని అలాగే గంతో ఒక్క డాక్టరు మాత్రమే ఉండేవారు నేడు 10మంది డాక్టర్లు ఉన్నారని చెప్పారు అలాగే గతంలో జబ్బువస్తే కర్నూలు నంద్యాలకు వెల్లేవారు అప్పుడు అవసరము లేదు కేవలము 14కాలో మీటర్ల దూరములో ఉన్న నియోజక కేంద్రమైన బనగానపల్లెలో 100పడకల అసుపత్రి ఉందని చెప్పారు.అలాగే నేటి వరకు వేసవి కోవెలకుంట్ల ప్రజలు కుందూలోని కలుషిత నీటితో ఇబ్బందులు పడు తున్నారు. ఇక అలాంటి ఇబ్బందులు ఉండవు ఎందుకంటే అవుకు రిజర్వాయరు నుండికృష్ణా నది నీటిని సరఫరా చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. అలాగే ప్రతిపక్ష నాకుడు బిసి చేస్తు అరోపనలు అర్ద రహితమని చెప్పారుఅలాగే వారి పార్టి జాతీయ కార్యదర్శి సింహం అంటున్నాడు సింహాలు అడవుల్లో ఉండాలి కాని మనుషుల మద్య తిరగకూడదని ఎద్దేవ వేశారు. విమర్శలు చేయవచ్చు కాని అవి సమాజానికి ఉపయోగపడేవిగా ఉండాలని లోకేస్ చేస్తు విమర్శలుమిడిమిడి జ్ఞానముతో చేస్తున్నారని చెప్పారు.నన్ను కమీషన్‌ల కాటసాని అంటున్నారు. ఎవిర వద్ద అయిన ఒక్క రూపాయల తీసుకుని ఉంటే అది నిరూపిస్తే వాఈరి కళ్ల కింద దూరి పోతానని సవాల్ విసిరారు. మీ పార్టి వారి మాదిరిగా పట్టాలు అమ్ముకోవమడుతో వడ్డీ డబ్బుల కోసం పట్టాలు లాగే కోవడములేదు నేనుకాఇన మా కార్యకర్తలుగాని అన్నారు. అలాగే పేదల కోసం బనగానపల్లెలో ఇళ్ల పట్టాలు ఇస్తానంటే కోరుడ వెళ్లి 3000మందికి ఇంటి జాగా రాకుండా చేవాడని అలాగే కొలిమాగుండ్ల మండలంలో 8000మంది బంజరూ భూములు ఇస్తానంటే అది పారిశ్రామికంగా అబివృద్ది పేరుతో అక్కడ కూడ కోర్టు వెల్లిన చరిత్ర నీది అన్నారు. రేపు పారిశ్రామిక వేత్తలు కాదు ఓటు వేసేది పేదలు మాత్రమే అన్నారు. ఈ నాల్గు సంవత్సరాలో నియోజక వర్గ ం ప్రశాంతము ఉందని చెప్పారు. ప్రపంచములో ఇంత వరకు ఏ నాయకుడు చెప్పడి విదముగా నాయుకుడ వైయస్ జగనన్న నేను మీకు మంచి చేసి ఉంటే నాకు ఓటు వేయండి లేకుంటే మానివేయండి అంటు చెప్పడము అయన గొప్పదము ఇదే అన్నారు. ఇక్కడ జిసిఅర్ కోరిన విదముగా అన్ని నిదులు విడుదల చేస్తాని చెప్పారు. ముఖ్యంగా పనులు చేసేవారుంటే ఎన్ని కోట్లు అయిన మంజూరు చేయిస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో భీమిరెడ్డి ప్రతాపరెడ్డి వెలగటూరు సుదాకరరెడ్డి జెడ్‌పిటిసి సభ్యురాలు వెంటకలక్షమ్మ, యంపిపి రమాదేవి, కర్రహర్శవర్దనరెడ్డి రాంమోహన్‌రెడ్డి,మదుసూదనరెడ్డి,చిక్కేపల్లె ప్రసాదరెడ్డి యంపిడిఓ దౌలా, యంఅర్ఓ పుష్పకుమారి, చిక్కేపల్లె రామకృష్ణారెడ్డి ఈఓ బాలాంజనేయులు, అఓర్డి రాదిక,శేయనారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలతో ప్రజలకు మెరుగైన సేవలు

**-ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి**



**మాలపల్లి(మంత్రాలయం),మే 23,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న సచివాలయాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని మాలపల్లి గ్రా మంలో నూతనంగా నిర్మించిన సచివాలయాని ్న ప్రారంభించారు. ముందుగా గ్రామానికి చెందిన వైసిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఎంఎల్ఏకు మంగళ వాయిద్యాలు,మేళతాళాలు,బాణసంచాతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం సచివాలయాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ గతంలో ప్రజలు ఏదయినా పనులు చేసుకోవాలంటే ఎంతో ప్రయాసంతో మండల కేంద్రాలకు వెళ్ళేవారన్నారు.అయితే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ సేవలను ప్రజల వద్దకే తేవాలనే సదుద్దేశంతో సచివాలయాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.సుమారు రూ.40 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సచివాలయాన్ని నిర్మించినట్లు పేర్కొన్నారు.కాబట్టి గ్రామ ప్రజలందరూ సచివాలయ సేవలను తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,నాయకులు కరణం గురురాజారావు,సర్పంచ్‌లు సీతారామిరెడ్డి,మధుసుదన్‌రెడ్డి,రాధ,పిఆర్‌డిఈ అశ్వత్థామ,ఏఈ నరసింహులు,ట్రాన్ ్స కో ఏఈ గోవిందు,ఏపిఓ తిమ్మారెడ్డి,ఏపిఎం జయశ్రీ,తహశీల్దార్ చంద్రశేఖర్,సిఐ శ్రీనివాసులు,ప ంచాయతీ కార్యదర్శి స్వామినాథం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో వాలంటీర్లదే కీలకపాత్ర

**- సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి ఇస్తున్నట్లు ప్రజలకు చెప్పాలి : ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి**



**మాలపల్లి(మంత్రాలయం),మే 23,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అమలు అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించడంలో వాలంటీర్లదే కీలకపాత్రని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి,ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అమలు చేస్తున్నట్లు లబ్ధిదారులకు చెప్పాలని సూచించారు.చంద్రబాబు తనయుడు నారా లోకేష్ తనను విషనాగు అని విమర్శించినట్లు పేర్కొన్నారు.లోకేష్ నోరు అదుపులో పెట్టుకోకపోతే ఇబ్బం దులు పడాలి ్స వస్తుందని హెచ్చరించారు.నీకు దమ్ముధైర్యం ఉంటే ప్రదీప్‌రెడ్డి చెప్పినట్లు మంత్రాలయంలో ఎంఎల్ఏగా పోటీ చేయాలని పేర్కొన్నారు.అప్పుడు ఎవరు గెలుస్తారో తెలిసిపోతుందన్నారు. అనం తరం వాలంటీర్లకు సేవామిత్ర,సేవారత్న అవార్డులను పంపిణీ చేశారు.అదేవిధంగా గ్రామానికి చెందిన మస్తాన్‌వలి అనేవ్యక్తి సోమవారం అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుని కుటుంబానికి తక్షణ సహాయంలో భాగంగా రూ.10,000 నగదును అందజేశారు.మిగిలిన నగదు వారిఖాతాలో జమ అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,జడ్‌పిటిసి గోవిందమ్మ,నాయకులు గురురాజారావు,సర్పంచ్‌లు సీతారామిరెడ్డి,మధుసుదన్‌రెడ్డి ,రాధ,ఎంపిటిసి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# అవినాష్‌రెడ్డి అనుచరులపై హత్యాయత్నం కేసు పెట్టాలి

**:- జర్నలిస్టులపై దాడికి నిరసనగా అన్ని రాజకీయ పార్టీల డిమాండ్**

**:- ఏపిడబ్ల్యుజెఎఫ్ ఆద్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**




**కర్నూలు కలెక్టరేట్,మే 23,ప్రభాతవార్త :** గత రెండ్రోజుల క్రితం కర్నూలులోని విశ్వభారతి ఆసుపత్రిలో కడప ఎంపి అవినాష్‌రెడ్డిని సిబిఐ అధికారులు అరెస్టు చేస్తారన్న సమాచారంతో అక్కడికి వెళ్లిన మీడియా ప్రతినిధులపై అవినాష్‌రెడ్డి అనుచరులు దాడి చేసిన విషయం తెలిసిందే. అందుకు నిరసనగా ఏపిడబ్ల్యుజెఎఫ్ జిల్లావ్యాప్తంగా ధర్నాలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఏపిడబ్లు ్యజెఎఫ్ జిల్లా అధ్యక్షులు బసప్ప,నగర అధ్యక్షులు శివకుమార్‌ల ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు టిడిపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు సుధాకర్ బాబు,ప్రధాన కార్యదరి ్శ సత్యనారాయణ గుప్త,సిపిఐ జిల్లా నాయకులు జగన్నాథం,సిపిఎం జిల్లా కార్యదర్శి కెవి నారాయణ,జనసేన రాష్ట్ర నాయకులు చింత సురేష్‌బాబు,బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ మల్లికార్జునలు ధర్నాలో పాల్గొని మీడియా మిత్రులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడి వైసిపి నాయకుల పిరికిపంద చర్య అని మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా..లేక ఉగ్రవాద రాజ్యంలో ఉన్నామా..అనేది తెలియకుండ ఉందని ఈ విషయంలో జర్నలిస్టులకు తమ పార్టీల నుండి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సందర్బంగా ఏపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అంతవరకు జర్నలిస్టుల పోరాటం జరుగుతూనే ఉంటుందని తెలిపారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. అలాగే కర్నూలు అడిషనల్ ఎస్పీ ప్రసాద్‌కు వినతిపత్రం అందచేసి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్బంగా అడిషనల్ ఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ విచారణ చేపట్టి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నజీర్ భాషా,విద్యాసాగర్,సునీల్ కుమార్,అన్ని పత్రికల జర్నలిస్టులు మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఐదు బంగారుషాపుల పై తూనికలు,

# కొలతల అధికారులు కేసు నమోదు



**బేతంచెర్ల,మే23,ప్రభాతవార్త:** పట్టణంలోని ఐదు బంగారుషాపుల పై తూనికల,కొలతల సహాయ నియంత్రణ అధికారి జిలాని బాషా మంగళవారం దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.బంగారు షాపుల్లో తూకాలు వేసేందుకు ఎలక్ట్రానిక్ కాటాతోపాటు మరో ప్రత్యేకమైన కాటాను ఉంచాలని నిబంధన ఉన్నప్పటికి వాటిలో అవకతవకలకు బంగారుషాపుల నిర్వాహకులు పాల్పడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు.సంబంధిత షాపుల నిర్వాహకుల పై కేసులు నమోదుచేసి రూ.55వేల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.ఆయనతోపాటు డోన్ తూనికల,కొలతల ఇన్‌స్పెక్టర్ కె.ఎస్.ఖాజా హుస్సేన్,సిబ్బంది ఉన్నారు.

## టెన్త్,ఇంటర్ ఫెయిల్ అయిన అభ్యర్థులు

# 31లోగా ఫీజులు చెల్లించాలి



**బేతంచెర్ల,మే23,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్,ఇంటర్ పరీక్షలు రాసి ఫెయిల్ అయిన అభ్యర్థులు సప్లమెంటరీ పరీక్ష కోసం ఈనెల 31వ తేదిలోగా ఫీజులు చెల్లించాలని భాగ్యోదయ హైస్కూల్ చైర్మన్ కానాల నాగలక్ష్మీదేవి మంగళవారం తెలిపారు.10వ తరగతి,ఇంటర్మీడియేట్ ఫెయిల్ అయిన అభ్యర్థులు మీసేవా,ఏపీ ఆన్‌లైన్ కేంద్రాల నందు 25వ తేదిలోగా ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఫీజులు చెల్లించవచ్చునని తెలిపారు.రూ.25ల అపరాధ రుసుంతో 29వ తేది వరకు రూ.50ల అపరాధ రుసుంతో ఈనెల 31వ తేది వరకు ఫీజులు చెల్లించవచ్చునని ఆమె తెలిపారు.అలాగే ఇంటర్మీడియేట్,పదవ తరగతిలో రీ వెరిఫికేషన్ కోసం రూ.200లు,జవాబు పత్రాల జిరాక్స్ కాపీల కోసం రూ.1000ల రుసుమును ఆన్‌లైన్ ద్వారా ఈనెల 25వ తేదిలోగా చెల్లించవచ్చునని ఆమె తెలిపారు.

## తల్లి ఫిర్యాదు మేరకు కుమారుడు,కోడలు పై కేసు నమోదు

**బనగానపల్లె,మే23,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల వెంకటాపురం గ్రామానికి చెందిన ద్వారం సుబ్బారెడ్డి భార్య ద్వారం తులశమ్మకు ఫిర్యాదు మేరకు తన పెద్ద కుమారుడు ద్వారం శ్రీనివాసరెడ్డి కోడలు సావిత్రి పై కేసు నమోదు చేసినట్లు నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ద్వారం తులశమ్మకు ఇద్దరు కుమారులు సంతానమని ఇందులో పెద్ద కుమారుడైన ద్వారం శ్రీనివాసరెడ్డి తన వద్ద 14 ఎకరాలు వ్యవసాయ భూమి,కల్లం దొడ్డి దారి మరియు ఇంటిని తన ఆధీనం పెట్టుకున్నాడని ఆమె ఫిర్యాదులో తెలిపారన్నారు.అదే విధంగా తన చిన్న కుమారుడైన ద్వారం మాధవరెడ్డికి ఉన్న ఆస్తిలో సగం ఆస్తి ఇవ్వాలని తల్లి తులశమ్మ అడగడంతో పెద్ద కుమారుడైన ద్వారం శ్రీనివాసరెడ్డి అతని భార్య సావిత్రిలు ఇద్దరు మేం ఎవరికి ఆస్తిలో వాటా ఇవ్వమని నానా దుర్బషలాడుతూ చంపుతామని బెదిరించడంతో ద్వారం తులశమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు.

# కాలువ మట్టి కాకుల పాలు..

## చోద్యం చూస్తున్న అధికారులు




**మద్దికెర,మే 23,ప్రభాతవార్త :** మద్దికెర మండలంలో హంద్రీనీవా కాలువ మట్టి కాకుల పాలవుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారని పలు వురు వాపోతున్నారు. ఈ మట్టిని గతంలో గ్రామ అభివృద్ది పనుల కోసం అధికారుల అనుమతితో వాడుకొనగా ప్రస్తుతం ఎలాంటి అనుమతులు లేకుండ ఇతర జిల్లా వాసులు సైతం ఈ మట్టిని ఎర్రగా ఉండడంతో రాత్రి వేళలో ముమ్మరంగా ట్రక్కులతో భారీ ఎత్తున దోచుకెళ్తున్నారు. ఇందులో అధికారులకు కూడా ఖజానా అందుతుందేమో కానీ ఇటు పక్క అసలు తొంగి కూడా చూడడం లేదని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కాలువకు భవిష్యత్తులో గండి ఏర్పడితే మట్టి లేకుంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. గుంతకల్లులో రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులు ఈ మట్టిని అధికంగా తరలిస్తున్నారని సమాచారం. ఏదిఏమైనప్పటికీ ఇప్పటికైనా అధికారులు మేల్కొని భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే మట్టిని భద్రపరుస్తారా..లేక కాకులపాలు అయ్యేవిధంగా చేస్తారో వేచిచూడాలి.

## ప్రజలకు మరింత చేరువలో పౌరసరఫరాల శాఖ సేవలు

**- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్**



**ఆదోని రూరల్,మే 23,ప్రభాతవార్త :** ప్రజలకు మరింత చేరువలో పౌరసరఫరాల శాఖ సేవలందిస్తుందని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం సబ్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు రేషన్ వాహనదారుల ఆపరేటర్లకు ఐరిస్ డివైస్ సబ్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు బియ్యం పంపిణీ చేసే విషయంలో బయోమెట్రిక్ వేసి పంపిణీ చేసే కార్యక్రమం ఉంటుందని అందువల్ల కొన్ని సాంకేతిక సమస్యలు ఉంటున్నందున ప్రభుత్వం ఐరిస్ డివైస్‌తో నూతన టెక్నాలజీ ద్వారా సాంకేతిక సమస్యలు లేకుండ మరింత వేగంగా లబ్దిదారులకు రేషన్ పంపిణీ చేయుచున్నారన్నారు. ఆదోని డివిజన్‌లోనే 163రేషన్ వాహనదారుల ఆపరేటర్లు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల ఉప తహశీల్దార్ వలిభాషా తదితరులు పాల్గొన్నారు.